WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
మహా పత్రిక
ఆదిలాబాద్
మంచిర్యాల-
కొమురం భీమ్ ఆసిఫాబాద్-నిర్మల్
01-11-2024 | శుక్రవారం, హైదరాబాద్



## ట్రాఫిక్ గాలికి.. వసూళ్లకు పరుగులు..

- నగరంలో ఎక్కడికక్కడే నిలుస్తున్న ట్రాఫిక్
- సమస్య పరిష్కారంపై ట్రాఫిక్ పోలీసుల దృష్టేది?

02



కుమ్రం భీం ఆసిఫాబాద్

## అదనపు కలెక్టర్‌గా జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

**మహా:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణును బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేయగా ఇందులో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్‌ను పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



## ప్రాణం తీసిన ఈత సరదా

**మహా:** బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు శనివారం సోమిని గ్రామంలో ఎర్రబండ రేవు వద్ద ప్రాణహిత నదిలో ఈతకు వెళ్లి గల్లంతవగా అందులో ఇద్దరి మృతదేహాలు ఆదివారం లభ్యమయ్యాయి. గల్లంతైన వారి కోసం ఆదివారం ఎస్ఐ విక్రమ్ ఆధ్వర్యంలో పోలీసులు, గజ ఈతగాళ్లు కుటుంబ సభ్యులు గాలించగా తలాయి గ్రామ సమీపంలో ప్రాణహిత నదిలో ఉదయం మత్స్యకారుల వలకు జహీర్ హుస్సేన్(23) మృతదేహం చిక్కింది. మరో ఇద్దరి కోసం మహారాష్ట్ర రెస్క్యూ టీం, బెజ్జూర్ పోలీసులు గాలిస్తుండగా సాయంత్రం అక్కడే ఇర్షాద్(20) మృతదేహం లభ్యమైంది.





# రేలారే.. రేలా..

- గుస్సాడీ నృత్యాలతో హోరెత్తించిన ఆదివాసులు
- వైభవంగా దండారీ సంబురాలు
- గుడిరేవులోని పద్మల్‌పురి కాకో అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తజనం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు

**మహా, ఆదిలాబాద్:**

దండారీ వేడుకల్లో భాగంగా 'రేలారే రేలా' పాటలపై గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు హోరెత్తించారు. దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరంలోని ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవం పద్మల్‌పురి కాకో ఆలయానికి దర్బార్‌కు ఒక రోజు ముందు ఆదివారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఆదివాసీలు ఆలయానికి చేరుకొని సంప్రదాయ బద్ధంగా పూజలు చేశారు. దండారీ ఉత్సవాల్లో భాగంగా రేలా...రేలా...అని పాడుతూ గుస్సాడీ నృత్యాలు చేశారు. మహిళలు కూడా సంప్రదాయబద్ధంగా నృత్యాలతో సందడి చేశారు. సెలవుదినం కావడంతో భక్తులతో గోదావరి తీరం వద్ద సందడిగా మారింది. ముందుగా గోదావరి నదిలో పుణ్య స్నానాలు చేశారు. పద్మల్‌పురి కాకో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మేకలు, కోళ్లు బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం సమీపంలో వంటలు చేసుకొని సామూహిక భోజనాలు చేశారు. సోమవారం నిర్వహించనున్న గుస్సాడీ దర్బార్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

**మోడి గ్రామంలో ఆకట్టుకున్న నృత్యాలు..**

జైనూర్ మండలం ఆసేపల్లికి చెందిన దండారీ బృందం శనివారం రాత్రి మోడి గ్రామానికి అతిథులుగా వచ్చారు. ఆదివారం ఉదయం వారు సంప్రదాయ వాయిద్యాలతో ప్రదర్శించిన గుస్సాడీ నృత్యాలు, కోలాటాల ప్రదర్శన, హాస్యనాటికలు, జానపద గేయాలు, దేవత ప్రతిమలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను చూసేందుకు పక్క గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

## సల్పాల వాగు వద్ద ఘనంగా దర్బార్..

కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్పాలవాగు సమీపంలోని ఆదివాసీల ఆరాధ్య దైవం వెంకటాద్రి ఆలయం వద్ద ఆదివారం దండారీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆదివాసీ సంస్కృతిపై గుస్సాడీ, దండారీ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం దండారీ దర్బార్ నిర్వహించి ఆదివాసీ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ యూనిట్ హెడ్ బాల గిరిధర్, హెచ్ఆర్ హెడ్ కులకర్ణి ఆధ్వర్యంలో భోజన వసతి, ఇతర సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో దండారీ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆడె జంగు, పెంద్రం హన్మంతు, మడావి వెంకటేశ్, మడావి అనంతరావు, ఆత్రం జంగు, వెడ్మ కిషన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, సొసైటీ మాజీ చైర్మన్ పూస్కూరి వంశీకృష్ణా రావు, నాయకులు, ఆదివాసులు పాల్గొన్నారు.

## రా రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి

**మహా:**

మంచిర్యాల జిల్లాలో రా రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారులు సానుకూల దృక్పథంలో పరిష్కరించాలని రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుంత నాగరాజు కోరారు. మిల్లుల కెపాసిటీకి మించి బియ్యం ఇచ్చిన సర్కార్, ఇప్పుడు సీఎంఆర్ పెండింగ్ పెట్టలేదని కేసులు పెట్టడం సరి కాదన్నారు. సీఎంఆర్ పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కాకపోతే కొద్దిగా సమయం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. తమ కష్టాలను పరిగణలోకి తీసుకోకుండా, విజ్ఞప్తులను పట్టించుకోకుండా కేసులు పెడుతూ పోతే తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 100 కిలోల వడ్లు ఇస్తే 67 కిలోలు మిల్లర్ తిరిగి ఇవ్వాల్సి ఉందని




కానీ 67 కిలోలు రావడం లేదని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో రా రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారులు సానుకూల దృక్పథంలో పరిష్కరించాలని రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుంత నాగరాజు కోరారు. మిల్లుల కెపాసిటీకి మించి బియ్యం ఇచ్చిన సర్కార్, ఇప్పుడు సీఎంఆర్ పెండింగ్ పెట్టలేదని కేసులు పెట్టడం సరి కాదన్నారు.

## ప్రజావాణిలో అర్జీల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**మహా:** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలోవిచారణ జరిపి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, డీఆర్డీవో కిషన్‌తో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మందమర్రి, బెల్లంపల్లి, జైపూర్, పెర్కపల్లి, హాజీపూర్, దండేపల్లి, మందమర్రి, కన్నెపల్లి మండలాల నుంచి వచ్చిన ప్రజలు పలు సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు అందించారు.

**ఎన్నికలపై అధికారులకే అవగాహన లేకపోతే ఎలా?**

కలెక్టరేట్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల



ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుండగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. అదనపు కలెక్టర్ మోతీలాల్ ఎంత మంది గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో నమోదు చేసుకున్నారని అడిగారు. అక్కడున్న అధికారులు కేవలం ముగ్గురు మాత్రమే నమోదు చేసుకున్నామని తెలిపారు. అసలు ఎమ్మెల్సీ అనే వారు ఏ సభలో ఉంటారు, దాన్ని ఏమని పిలుస్తారని అదనపు కలెక్టర్ అడుగగా కొద్దిమంది అధికారులు మాత్రమే స్పందించారు.